RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6మంగళవారం 15 అక్టోబర్ 2024

Digital Edition

# పల్లెల్లో వెలుగులు నిండాలి

## పల్లె పండగ' వారోత్సవాలను ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్




మన సాక్షి గొంతుక డెస్క్ ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'పల్లె పండగ' వారోత్సవాలను డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్ ప్రారంభించారు. కృష్ణా జిల్లా కంకిపాడులో దీనికి శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా పవన్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన,



ప్రారంభోత్సవాలు చేశారు. రూ.95. 15 లక్షలతో రోడ్లు, మినీ గోకులాలు, పునాదిపాడులో రూ.52 లక్షలతో 2 అంతర్గత రహదారులు, రూ.54 లక్షలతో సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ నిర్మాణానికి శిలాఫలకాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడారు."మా ఆకాంక్ష అంతా ఒక్కటే. రాష్ట్రంలోని ప్రజలంతా బాగుండాలి. యువతకు ఉపాధి అవకాశాలు రావాలి.. పల్లెల్లో వెలుగులు నిండాలి. ఇవన్నీ జరగాలంటే వైకాపా ప్రభుత్వం దిగిపోవాలని గట్టిగా కృషి చేశాం. బలమైన నాయకత్వం వల్ల రాష్ట్రానికి మంచిరోజులు వచ్చాయి. సంకల్పంతో ముందుకెళ్లాం.. అనుకున్న విజయాన్ని సాధించాం. రాష్ట్ర శ్రేయస్సు కోసం బలంగా ఉన్నప్పుడే అనుకున్నది సాధ్యమవుతుంది. ఒకేరోజు 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించాం. దేశంలో ఇలా జరగడం ఇదే మొదటిసారి. ఇప్పటికే పంచాయతీ తీర్మానాలు చేసిన పనులకు పరిపాలన, సాంకేతిక ఆమోదం ఇచ్చాం.నాలుగోదఫా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాకు స్ఫూర్తి. ఆయన అపారమైన అనుభవం రాష్ట్రానికి బలం. నాయకుడి కష్టం, అనుభవం రాష్ట్ర శ్రేయస్సుకు ఉపయోగించుకోకపోతే తప్పు చేసినవాళ్లం అవుతాం. అందుకే ఆరోజు కలిసి వెళ్లాలనే నిర్ణయం తీసుకున్నా. అప్పుడు తీసుకున్న నిర్ణయం సరైనదేనని అనిపిస్తోంది. తెదేపా, భాజపా, జనసేన బలంగా నిలబడటం వల్లే ఇది సాధ్యమైంది. ప్రధాని మోదీ ఆశీస్సులు, భాజపా నేతల బలం కూటమి ప్రభుత్వానికి మేలు చేకూర్చుతాయి. క్యాబినెట్ సహా అధికారులతో జరిగే సమావేశాల్లో చూస్తుంటా. వివిధ అంశాలపై చంద్రబాబు చాలా బలంగా మాట్లాడుతుంటారు. శాఖల మధ్య సమన్వయం ఎలా ఉండలనేదానిపై దిశానిర్దేశం చేస్తుంటారు. కొన్ని అభివృద్ధి పనులు చేసేటప్పుడు పంచాయతీరాజ్ శాఖ చాలా శాఖలతో సమన్వయం చేసుకోవాల్సి ఉంటుంది. కాకినాడలో ఓ ఐఎఫ్ఎస్ అధికారి మా పేరు చెప్పి డబ్బులు అడుగుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని.. అవసరమైతే సస్పెండ్ చేయాలని ఆదేశించాను. ఈ ప్రభుత్వంలో అలాంటి వ్యక్తుల ప్రమేయం ఉండొద్దని స్పష్టంగా చెప్పాను. లంచాల ప్రభుత్వం కాదిది.. నిలబడే ప్రభుత్వం" అని ఆయన వ్యాఖ్యానించారు.

# దేవాలయాలకు పూర్వవైభవం తీసుకొస్తున్నాం

మన సాక్షి గొంతుక డెస్క్ దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక పర్యాటకం పెరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మోదీ ప్రధాని అయ్యాక ఆలయాల రూపురేఖలు మారుతున్నాయని చెప్పారు. భద్రాచలం, రామప్ప, జోగులాంబ, బల్కంపేట ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం కిషన్రెడ్డి మీడియాతో మాట్లాడారు. వెయ్యి స్తంభాల మండపంలో పూజా కార్యక్రమాలు ప్రారంభించామన్నారు.దేశ వ్యాప్తంగా 150 దేవాలయాలకు పూర్వవైభవం తీసుకొస్తున్నాం. ఇప్పుడు యువత కూడా పెద్ద సంఖ్యలో ఆలయాలకు వస్తున్నారు. దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక వాతావరణం పెరుగుతోంది. పెద్దలపై గౌరవం, దేశభక్తి, సమాజంపై బాధ్యత పెంచుకోవాలి. మరింత అంకితభావం, చిత్తశుద్ధితో దేశాభివృద్ధికి కృషి చేస్తాం. మోదీ ప్రభుత్వ హయాంలోనే రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో భద్రకాళి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం" అని కిషన్రెడ్డి పేర్కొన్నారు.



# సొంత రాష్ట్రాలకు వెళ్లలేము..

## క్యాట్లో పిటిషన్లు వేసిన పలువురు ఐఏఎస్ లు



మన సాక్షి గొంతుక డెస్క్ కేంద్ర పరిపాలన ట్రెబ్యూనల్ ను పలువరు ఐఏఎస్ లు ఆశ్రయించారు. క్యాట్లో పిటిషన్లు దాఖలు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన వాకాటి కరుణ, వాణి ప్రసాద్, ఆమ్రపాలి, సృజన అందులో ఉన్నారు. డీఓపీటీ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని పిటిషన్ లో కోరారు. తెలంగాణలోనే కొనసాగేలా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని ముగ్గురు ఐఏఎస్ లు పిటిషన్లలో పేర్కొన్నారు. అయితే ఏపీలోనే కొనసాగేలా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని ఐఏఎస్ సృజన కోరారు. ఈ నలుగురు ఐఏఎస్లు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. కేంద్ర పరిపాలన ట్రెబ్యునల్ రేపు ఈ పిటిషన్లపై విచారణ జరపనుంది.అయితే ఇటీవల తెలంగాణ కేడర్ కావాలని విజ్ఞప్తి చేసిన11మంది ఆలిండియా సర్వీసెస్ అధికారులకు కేంద్రం నోచెప్పింది. ఈ 11 మంది అధికారులు వెంటనే సొంతరాష్ట్రంలోనే రిపోర్టు చేయాలని కేంద్రం ఆదేశించింది. ఈమేరకు డీఓపీటీ ఆదేశాలు జారీ చేసింది.జీహెచ్ఎంసీ కమిషనర్ గా పనిచేస్తున్న ఆమ్రపాలి.. తనకుతెలంగాణ కేడర్ కావాలని కోరింది. దీనిపైనసమీక్షించినడీఓపీటీ.. తెలంగాణ కేడర్ ను కేటాయించే ప్రసక్తే లేదని తేల్చిచెబుతూ ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు తెలంగాణ విద్యుత్శాఖ కార్యదర్శి రొనాల్డ్ రోస్ కూడా ఇదే ఆదేశాలు జారీచేసింది. మొత్తం 11 మంది ఐఏఎస్లు తెలంగాణ కేడర్కావాలని కేంద్రానికి రిక్వెస్ట్ పెట్టుకున్నారు. 2014 ఏపీ విభజనతర్వాత.. తెలంగాణ కేడర్ కావాలని కేంద్రాన్ని 11 మందిఆలిండియా సర్వీసెస్ అధికారులు కేంద్రాన్ని కోరారు. తెలుగురాష్ట్రాల్లో ఆలిండియా సర్వీసెస్ అధికారుల మార్పులను చేస్తూకేంద్రం నిర్ణయం తీసుకుంది. గడిచిన 10 సంవత్సరాలలోడీఓపీటీకి సంబంధించి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసింది.డిప్యూటేషన్ మీద పని చేస్తున్న ఐఏఎస్, ఐపీఎస్లకుసంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో పనిచేస్తున్న 11 మంది ఐఏఎస్లు తక్షణమై రిలీవ్ అయి ఏపీలోరిపోర్ట్ చేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. కాగా..ఢిల్లీలో జరిగిన డీఓపీటీ సమావేశానికి వీరంతా హాజరయ్యారు.ఆ సమావేశంలో సొంత రాష్ట్రాలకు వెళ్లలేమని పిటిషన్ ఇచ్చారు.

# వికలాంగుల జాబ్ పోర్టల్ ఏర్పాటు




మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. వికలాంగుల జాబ్ పోర్టల్ ను ఏర్పాటు చేసింది. దివ్యాంగులు ఆఫీసర్ల చుట్టూ తిరిగే పనిలేకుండా నేరుగా జాబ్ పోర్టల్ లో అప్లై చేసుకుంటే చాలని, వారి అర్హతను బట్టి ఉద్యోగం ఉంటుందని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శుభవార్త చెప్పారు. ఈ మేరకు సచివాలయంలో తెలంగాణ వికలాంగుల జాబ్ పోర్టల్ ను ఆవిష్కరించారు. మహిళా సంక్షేమ శాఖ డైరెక్టరెట్ హెల్ప్ లైన్ లో పదిమందికి అపాయింట్మెంట్ ఆర్డర్లు అందజేశారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఉపాధి రంగాల్లో దివ్యాంగులకు అవకాశాలు తక్కువ అన్నారు. ఇతర వర్గాల వర్గాల వారిలా ఫైట్ చేయాలంటే ఎన్నో అవరోధాలు ఎదుర్కొన్నాలని తెలిపారు. శారీరకంగా వచ్చే లోపం మన చేతిలో లేదన్నారు. పోషకాహార లోపం, ప్రమాదం వల్ల వికలాంగులుగా మారే ప్రమాదం వుందన్నారు. అందుకే వాళ్లకి ఉపాది అవకాశాలు కల్పించేందుకు ఆన్లైన్ జాబ్ పోర్టల్ ను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రైవేటు ఉద్యోగాల్లో వికలాంగులకు రిజర్వేషన్లు పాటించాలని తెలిపారు.దివ్యాంగులు కంపెనీల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, ఆన్లైన్ జాబ్ పోర్టల్ లో రిజిస్టర్ చేసుకుంటే చాలు.. వారి అర్హతను బట్టి ఉద్యోగాలు వస్తాయని గుడ్ న్యూస్ చెప్పారు. అందుకోసమే పోస్టల్ లో అందుబాటులోకి తెచ్చామన్నారు. సంక్షేమ నిధుల్లో ఐదు శాతం దివ్యాంగులకు కేటాయిస్తున్నామన్నారు. ప్రైవేట్ జాబ్ లో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రయత్నిస్తున్నామన్నారు. గతంలో ఒక శాతం ఉంటే దాన్ని నాలుగు శాతానికి పెంచెందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు రిజర్వేషన్లు పాటిస్తామన్నారు. డిసబిలిటీని దృష్టిలో పెట్టుకొని వారిని ముందుకు తీసుకురావడానికి మా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. సంక్షేమము, విద్యా, ఉద్యోగ రంగంలో దివ్యాంగులకు చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి వుందన్నారు. దివ్యాంగుల పరికరాల కోసం ఈ ఏడాది బడ్జెట్లో 50 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. దివ్యాంగులు ఆఫీసర్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. నేరుగా మాకే..మీ సమస్యలను షేర్ చేయొచ్చని తెలిపారు. మెసేజ్ పాస్ చేస్తే చాలు మీ సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

# ఉద్ధవ్ థాకరే అస్వస్థత



మన సాక్షి గొంతుక డెస్క్ మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ థాకరే అస్వస్థతకు గురయ్యారు. ముంబైలోని రిలయన్స్ ఆస్పత్రిలో చేరారు. ఉద్ధవ్ థాకరే గుండెకు సంబంధించిన సమస్యలతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఆయను యాంజియోగ్రఫీ నిర్వహించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి.సోమవారం ఉదయం 8 గంటలకు ఉద్ధవ్ థాకరే ఆస్పత్రిలో చేరినట్లు సమాచారం. గుండె ధమనుల్లో ఇబ్బందులు తలెత్తినట్లు తెలుస్తోంది. ఈ కారణంతో ఆయనకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. వైద్యులు గుండెకు సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఆస్పత్రిలో చేరికపై మరిన్ని వార్తలు తెలియాల్సి ఉంది.ఇదిలా ఉంటే ఈ వారమే మహారాష్ట్ర ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే సూచనలు కనిపిస్తున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధపడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఉద్ధవ్ థాకరే ఆస్పత్రిలో చేరడం ఆయన అభిమానులను, కార్యకర్తలను ఆందోళనకు గురిచేస్తోంది.

# మేయర్ పై కేసు నమోదు

మన సాక్షి గొంతుక డెస్క్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మిపై కేసు నమోదు చేశారు పోలీసులు. బతుకమ్మ సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించి డీజే సౌండ్స్ ఉపయోగించిన ఘటనలో జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మితోపాటు మరో ఇద్దరు వ్యక్తులపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు.హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మిపై కేసు నమోదు చేశారు అక్టోబర్ 10న సద్దుల బతుకమ్మ సందర్భం గా బంజారాహిల్స్ రోడ్ నం.12 లోని ఎన్బీటీ నగర్లో మేయర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో భారీ ఎత్తున బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. రాత్రి 11.45 గంటల తర్వాత కూడా డీజే సౌండ్స్ పెట్టడంతో తల్వార్ పట్టుకుని ఉన్న మేయర్ బెదించినట్లు వీడియోలు బయటకు వచ్చాయి. మేయర్ విజయలక్ష్మిపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. దీంతో కేసును సుమోటోగా స్వీకరించిన బంజారాహిల్స్ పోలీసులు నమోదు చేశారు. మేయర్తోపాటు నిర్వాహకులు విజయ్కుమార్, గౌస్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.అయితే, తల్వార్ వీడియో వైరల్ కావడంతో వివరణ ఇచ్చారు మేయర్ విజయలక్ష్మి. కొందరు ఓర్వలేక పోలీసులకు ఫిర్యాదు చేశారని మేయర్ విజయలక్ష్మీ మండిపడ్డారు. మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగానే మాట్లాడాను తప్పా ఎవరిని బెదిరించడానికి కాదన్నారు.



# జనగామ మైన్స్ ఏడీ ని సస్పెండ్ చేయండి



## ప్రైవేటు సంస్థ నుంచి రూ.5.12 కోట్లు రాబట్టండి

## చీఫ్ సెక్రటరీకి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఫిర్యాదు

మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో,జడ్చర్ల, అక్టోబర్ 14: ప్రైవేటు సంస్థతో కలిసి ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు రాకుండా చేసిన జనగామ మైన్స్ ఏడీ విజయ్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి ఫిర్యాదు చేసారు.ఇటీవల మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో, అనిరుధ్ రెడ్డి ఈ ఉదంతం గురించి వివరించారు. బాలానగర్ మండలంలో సర్వే నెంబర్ 118/పి కలిగిన భూమిలో ప్రైవేటు సంస్థ అయిన వారాహి వారి వ్యక్తులు మట్టిని తరలించి పెద్దచెరువు కాల్వను పూడ్చి, దిశను మార్చారని చెప్పారు. గత ఫిబ్రవరి నెలలో ఆయన స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి మీడియాతో పాటు అక్కడ జరిగిన సంఘటనను చూపించారు. ఈ విషయంపై ప్రతిష్ఠాత్మక మీడియా కథనాలు వెలువడ్డాయి.అనంతరం, మైన్స్ ఏడీ విజయ్ కుమార్ విచారించి అక్రమాలకు పాల్పడిన వారాహి సంస్థకు రూ.5.12 కోట్ల సీనరేజ్ చార్జీలను చెల్లించమని నోటీసులు ఇచ్చారు. అయితే, విజయ్ కుమార్ బదిలీపై వెళ్లడానికి ముందు వారాహి సంస్థకు అనుకూలంగా ఉత్తర్వులు జారీ చేసి, రూ.5.12 కోట్లను మాఫీ చేసినట్లు అనిరుధ్ రెడ్డి చెప్పారు.ఈ అక్రమాలపై లోతుగా దర్యాప్తు జరగాలంటూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా, జిల్లా కలెక్టర్ నాలుగు ఉన్నతాధికారులతో ఫోర్ మెన్ కమిటీని నియమించారు. ఈ కమిటీ నివేదికలో, సర్వే నెంబర్ 118/పి లో ఉన్న మట్టి రంగు వేరుగా ఉండటంతో ఇతర ప్రాంతాల్లో తవ్వి అక్కడికి తరలించబడి ఉన్నది అని నిర్ధారించారు. వారు అక్రమంగా 1.67 లక్షల టన్నుల మట్టిని తవ్వి తీసుకువచ్చారని గుర్తించారు.ఈ నేపథ్యంలో, అనిరుధ్ రెడ్డి చీఫ్ సెక్రటరీకి ఫిర్యాదు చేసారు. ఫోర్ మెన్ కమిటీ సేకరించిన ఆధారాలు వారాహి సంస్థ అక్రమాలను నిరూపించినందున, మైన్స్ ఏడీ విజయ్ కుమార్ ను తక్షణం సస్పెండ్ చేయాలని, వారాహి సంస్థ నుంచి రూ.5.12 కోట్లు రాబట్టాలని డిమాండ్ చేశారు.

# ధమ్మ దీక్షోత్సవ వేడుకలలో పాల్గొన్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ




మన సాక్షి గొంతుక న్యూస్ప్రతి నిధి, యన్.లింగారెడ్డి నాగార్జున సాగర్ నియోజకవర్గం.

నల్లగొండ జిల్లా:నాగార్జునసాగర్ నియోజకవర్గం.నంది కొండ మున్సిపాలిటీబుద్ధ వనం నందుతెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ధమ్మ విజయం(ధమ్మ దిక్షోత్సవ)వేడుకలలోతెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తో కలిసి పాల్గొన్న నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ధమ్మ విజయం వేడుకల సందర్భంగామొదటగా బుద్ధుని పాదాల వద్ద పులా మాలలతో నివాళులు అర్పించారు. దమ్మ దీక్షోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర టూరిజం ఎండి ప్రకాష్ రెడ్డి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయన్,శివా నాగిరెడ్డి, టూరిజం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి అక్టోబర్ 14 : కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీలక్ష్మి డాక్టర్ రవికిరణ్ ల తండ్రి ఇటీవల మరణించగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల పట్టణంలో ఈరోజు మృతుడి గృహానికి వెళ్లి వైద్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పుప్పాల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# వివిధ సమస్యలపై ప్రజల నుండి 35 దరఖాస్తుల స్వీకరణ..



మెదక్ ప్రతినిధి మాన సాక్షి గొంతుక సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్ల తో కలిసి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో కూడిన 35 దరఖాస్తులు.రైతు రుణమాఫీ-02, పింఛన్లు-01,2 బిహెచ్ కె-01,ఇతర సమస్యలు-16 ప్రజావాణిలో వచ్చాయని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖలు పరిష్కరించాలని ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలన్నారు.దరఖాస్తు పరిష్కార వివరాలు వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని సూచించారు.మండల స్థాయిలో ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని, మండల పరిధిలోని సమస్య అయితే సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేయాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారుదసరా సెలవుల అనంతరం పాఠశాలల పున, ప్రారంభమవుతున్న తరుణంలో అన్ని ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల్లో శానిటేషన్ కార్యక్రమం పగడ్బందీగా అమలుచేయాలి కలెక్టర్..

# చీటకోడూర్ వాగు పై

## బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని వినతి



మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:మండలంలోని చీటకోడూరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.గత సంవత్సరం భారీ వర్షాలకు చిటకోడూర్ బ్రిడ్జి కూలిపోవడంతో దాదాపు పది ఊర్ల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని మంత్రికి వివరించారు.సోమవారం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జనగామ కు విచ్చేసిన సందర్భంగా చౌడారం,చీటకోడూర్,మరిగడి గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు జరిగింది.ఈ కార్యక్రమంలో బ్రిడ్జి నిర్మాణ సమితి అధ్యక్షులు యాసారపు కరుణాకర్,జనగామ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దూడల సిద్ధయ్య గౌడ్,మాజీ ఎంపీటీసీ సలేంద్ర శ్రీనివాస్ యాదవ్,చీటకోడూర్ గ్రామ శాఖ అధ్యక్షులు చిక్కుడు వెంకటేష్,చామకూరి చిరంజీవి,యాసారపు కృష్ణంరాజు,కర్ల శ్రీకాంత్ రెడ్డి,యాసారపు పరుశరాములు,మునిగే కళ్యాణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటి పరిదిలో ఉన్న వార్డులలో పరిశుభ్రత చర్యలు చేపట్టాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: జిల్లా కేంద్రంలోని సుమారు అన్ని వార్డుల్లో పారిశుధ్య పనులు సరిగా లేకపోవడంతో,వార్డులలో సిబ్బంది కొరతతో దోమలు విపరీతంగ పెరిగి పోతున్నాయని,దాని వల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని వార్డులలో పరిశుభ్రత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.జిల్లా కేంద్రంలో ఉన్న ప్రతి వార్డులో స్పెషల్ డ్రైవ్ చేపట్టి వార్డులు శుభ్రంగా ఉండే విధంగా స్వచ్ఛ భారత్- స్వచ్ఛ వార్డు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ యూత్ నాయకులు అన్వర్, ఇక్బాల్,సిరాజ్,యాకుబ్ పాల్గొన్నారు.

# సీపీఎం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ పట్టణ ప్రజల్ని కుక్కలు,కోతులదాడి నుంచి రక్షించాలని డిమాండ్ చేస్తూ సీపీఎంఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నానిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఎం నాయకులుమాట్లాడుతూ అధికారులు పాలకుల నిర్లక్ష్యం వల్లప్రజల ప్రాణాలకు రక్షణ కరువైందని అన్నారు.పట్టణంలోని కోతుల బెడద,కుక్కల నివారణ కోసం జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలనిడిమాండ్ చేస్తూ అదనపు కలెక్టర్ కు వినతిపత్రంఅందజేశారు.ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చుంచు విజయేందర్,ఎండి అజారుద్దీన్,కళ్యాణం లింగం,పల్లెర్ల లలిత,పందిళ్ళ కళ్యాణి,చిదురాల ఉపేందర్,బూడిది ప్రశాంత్ ఎండి మునీర్,జి.లక్ష్మీనరసింహారెడ్డి,పాల్వాయి పద్మ,ఎర్ర రజిత,పి.కనకచారి,కళ్లెపు కుమార్,పద్మ భవాని,రజిత, సుధాకర్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను పరిష్కరిస్తాం.

## రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ (అక్టోబర్,14):ప్రజలు అందించిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తెలిపారు.సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ కార్యాలయం మీటింగ్ హాల్ లో ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 17 దరఖాస్తులను స్వీకరించారు.జనగామ మున్సిపల్ పరిధిలోని సాయి నగర్ కు చెందిన అల్ల అనిత అంత్యోదయ కార్డు మంజూరు చేయాలని దరఖాస్తు అందించారు.మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ కి చెందిన నర్సోజి నిరుపేద కుటుంబానికి చెందిన వాడినని తనకు తెల్ల కార్డు మంజూరు చేయాలని,పెన్షన్ ఇప్పించాలని దరఖాస్తు చేశారు.మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు గిర్నిగడ్డకు చెందిన నిరుపేదలు ఆర్.కోటేశ్వర్,ఆర్.భాస్కర్ లు తాము రేకుల ఇంటిలో నివసిస్తున్నామని,ఇంటిపైన చింత చెట్టు కొమ్మలు ఉండటంతో కోతులు ఇబ్బందికి గురి చేస్తున్నాయని,తమ సమస్యను పరిష్కరించాల్సిందిగా దరఖాస్తు అందించారు.పట్టణంలోని మున్సిపల్ రోడ్డులో నివసిస్తున్న దివ్యాంగుడు పత్తిపాక దినేష్ తనకు 45 శాతం వికలాంగత్వంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని జీవనోపాధికి పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు ఇచ్చారు.అలాగే సాయి నగర్ కి చెందిన ఒంటరి మహిళ బండి లక్ష్మి తాను దరఖాస్తు అందిస్తూ పెన్షన్ మంజూరుకు దరఖాస్తు చేసుకున్నారు.కుక్కల బెడద ఎక్కువగా ఉందని చర్యలు తీసుకోవాలంటూ పలువురు దరఖాస్తులు అందించారు.ప్రజల నుండి వచ్చిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు జారీ చేస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ గ్రీవెన్స్ డే లో జడ్పీ సీఈవో సరిత,డి ఆర్ డి ఓ వసంత, జనగామ,స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు కొమరయ్య,వెంకన్న, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

RNI: TELTEL12349
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జనగామకు విచ్చేసిన సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్ మంత్రి కిరణ్ కుమార్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,జనగామ నియోజకవర్గం ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించారు.అనంతరం ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్ ని శాలువాతో సన్మానం చేశారు.వారి వెంట మార్కెట్ డైరెక్టర్స్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ**

## కడియం శ్రీహరి ని మర్యాదపూర్వకంగా

# కలిసిన శివరాజ్ యాదవ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘణపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ని వారి నివాసంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అధ్వర్యంలో జనగామ నూతన వ్యవసాయ కమిటీ ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ మరియు వ్యవసాయ కమిటీ డైరెక్టర్లు గాదె రమేష్,బోట్ల నర్సింగరావు,బానోతు బన్సీలాల్,నాగబండి రవీందర్, నామాల శ్రీనివాస్,తోటకురి రమేష్,శీలం కొండల్ రెడ్డి,శ్రీనివాస్ లు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు,వివిధ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కొమ్మూరి




మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న కుమారుడు కార్తికేయన్ పుట్టినరోజు వేడుకలు బచ్చన్నపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి , బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి పాల్గొని నల్లనాగుల శ్వేతా వెంకన్న కుమారున్ని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలు బచ్చన్నపేట మండల కేంద్రంలో శ్రీనివాస ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగాయి. సుమారు వెయ్యి మంది పాల్గొన్న ఈ ఫంక్షన్ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్ రెడ్డి, జంగిటి విద్యానాథ్, జిల్లా సందీప్ ,అల్వాల ఎల్లయ్య, బాలకిషన్ గౌడ్, ఎద్దు హరీష్ ,వేముల వెంకట్ గౌడ్, మహిళ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.